# భయం

అది హైదరాబాదు నగరంలో- ఆ నగరం ఒక ప్రభుత్వ ఆఫీసు- ఆ ఆఫీసులో ఓ కుర్చీ- ఆ కుర్చీలో ఒక గుమాస్తా- ఆ గుమాస్తా గుర్తింపు హాజరుపట్టీ "డిటుగా.

అతడిపేరు గణపతిరావు.

ఆ పేరు వినగానే పొట్టిగా, బొద్దుగా, చిరుబొజ్జతో వుండే ఆకారం కళ్ళల్లో మెదులుతుంది. అతడు నిజంగా అలావుండివుంటే ఈ కథ చెప్పాల్సిన పనే వుండదు.

ఆరడుగుల నాలుగంగుళాల వెదురుబద్దను, నిలబెట్టి రెండున్నర అడుగుల మరో వెదురుబద్దను నిలబెట్టిన బద్దకు రెండడుగుల ఆరంగుళాల కిందగా కట్టి, పైన ఒక రాగిబుడ్డి చెంబును బోర్లించి, వదులొదులుగా బట్టలుతొడిగి చూడండి- అచ్చంగా అలాగే వుంటాడు గణపతిరావు.

కత్తితో గీరిగీరి చూసినా ఎముకలకు, చర్మానికీ మధ్య మరో పదార్థం కన్పించదన్నట్టుగా వుంటాడు

అతడికి జనంలోకి వెళ్ళాలంటే భయం

జనాన్ని తోసుకుని బస్సెక్కాలంటే భయం.

జనంలో ఎవరి మోచెయ్యి అయినా తగిలితే ప్రాణం కడబట్టినట్టు అవుతుంది.

వెధవలకు తనంటే అలుసు. కావాలనే మోచేత్తో పొడుస్తారు ఎదురుగా వస్తూ కావాలనే డాష్ ఇస్తారు. తను ఎప్పుడూ ఇలాగే వుంటాడా ఏం? ఒకనాడు తనూ వళ్ళుచేస్తాడు తన ఒడ్డూపొడవూ చూసి జనం భయపడి తప్పుకుపోతారు. ఆ రోజు తప్పక వస్తుంది. ఇలా సాగిపోతుంటాయి అతడి ఆలోచనలు జనం తగ్గేదాకా బస్ కోసం బస్ స్టాండులో నిల్చున్నప్పుడు.

చిన్నప్పుడు స్కూల్లో పిల్లలకి అతడంటే సర్దాగా వుండేది. వెనకనుంచో, ఎదురుగా వచ్చో, చూడనట్టు తోసేవాళ్ళు. ఏ కాలు ఎముకో చేతిఎముకో విరగ్గొట్టుకొని ఇంటికి ఏడుస్తూ వచ్చేవాడు. చిన్నతనం కావడంవల్ల విరిగిన ఎముకలు త్వరగానే అతుక్కునేవి.

స్కూల్లో తోటిపిల్లలతో ఆడుకోవాలని వుండేది. కానిభయం అతడి కోర్కెను వెనక్కు నెట్టేది. ఎవరితోనూ మాట్లాడేవాడుకాదు. తనను ఎవరైనా నిక్‌నేమ్స్‌తో పిల్చినా వినిపించుకోనట్టే ఉండిపోయేవాడు. తగాదాకు దిగితే ఏమవుతుందో గణపతిరావుకు తెలుసు.

"సన్నాసి. తినేదంతా ఏమవుతుందో?" ఎముక విరిగినప్పుడల్లా తండ్రి విసుక్కునేవాడు.

"పిచ్చి సన్నాసి ఎలా బతుకుతాడో?" తల్లి బాధపడేది.

చిన్నతనంలో తల్లిదగ్గర పడుకోవాలని వుండేది గణపతిరావుకు. అతడు గారాం చేస్తే "వద్దురా నాయనా! నీ ఎముకల గూడు తగిలితే నా ప్రాణం పోతోంది." అనేది తల్లి. గణపతిరావుకు తల్లి మాటలకు దుఃఖం వచ్చేది. దుఃఖం పైకిరాకుండా గొంతు అణచిపెట్టుకొనేవాడు. చివరకు అమ్మా, నాన్నంటేకూడా భయం ఏర్పడింది. వాళ్ళతో మాట్లాడేవాడు కాదు. అడిగినదానికి ముక్తసరిగా జవాబిచ్చేవాడు. "నంగివెధవ! అవతారానికి తగ్గట్టు మాట కూడా పోతున్నది." తండ్రి విసుగ్గా అనేవాడు. గణపతిమనసు చివుక్కుమనేది. తండ్రిని వంగతీసి గభీ గభీమని వీపు వాయించాలనిపించేది. కాని ఎలా. తండ్రంటే చచ్చేభయం.

ఆ భయం అరచేతిమందాన అతడి అర్ధచేతన మనసులో గూడుకట్టుకొని ఉండిపోయింది! వయసుతోపాటు ఆ భయం పెరిగిపోయింది. న్యాయంగా చెప్పాలంటే వయసుకంటే కూడా ఆ భయం ఏపుగా పెరిగింది.

ఊళ్ళోవున్న స్కూల్లోచదివి స్కూల్ ఫైనల్ పాసయ్యాడు. కాలేజీకి వెళతానన్నాడు. తండ్రి ప్రోద్బలంతో ఉద్యోగంలో చేరాడు. ఒక మహారాష్ట్రుల ఇంట్లో పేయింగ్ గెస్టుగా వుంటున్నాడు. ఎక్కువ పే చేసి ప్రత్యేకంగా ఒకగది తీసుకున్నాడు. ఆ ఇంటి ఇల్లాలుకు మిగతా ఇద్దరు కుర్రాళ్ళకంటే గణపతి అంటే ఇష్టం. అతడు ఏ డిమాండ్ చేసేవాడు కాదు ఏదిపెడితే అదే మౌనంగా తినేసి వెళ్ళిపోయేవాడు. పైగా అతడివల్ల ఎలాంటిచిరాకు ఇంటివాళ్ళకు వుండేదికాదు. అతడికోసం ఎవరూ రారు. అతడు ఆఫీసు వదిలాక చిన్నగా ఇంటికి వచ్చేస్తాడు. ఏ రెండోఆట సినిమాకో వెళ్ళి ఏ అర్ధరాత్రో తలుపుకొట్టే న్యూసెన్సు అతడివల్ల వుండదు.

అందుకే అతడంటే ఆమెకు ఇష్టం. బాగానే పెట్టేది అయినా మనిషి గుప్పెడుకండ పట్టేవాడు కాదు. తెగ ఆశ్చర్య పడిపోయేది ఆ ఇల్లాలు.

గణపతిరావును ఆఫీసులో వాళ్ళుకూడా చులకనగా చూసేవాళ్ళు. అతడ్ని ఏడిపించడం వాళ్ళకు సర్దాగా వుండేది. ఎటెండర్స్ మాట వినేవాళ్ళు కాదు. వాళ్ళమీద గణపతిరావుకు కోపంగా వుండేది. కసికసిగా వుండేది. కాని ఏం చెయ్యగలడు. అతను అర్భకుడు.

తనకూ వాళ్ళను ఏడ్పించేరోజు వస్తుందిలే అనుకుంటూ బాధపడుతున్న మనసును జోకొట్టేవాడు,

తనకు బాగా వళ్ళు వచ్చినట్టూ, ఇంతెత్తున తను వస్తాదులా వున్నట్టూ, తననుచూసి ఆఫీసులోవాళ్ళు భయంతో బిగిసిపోయినట్టూ ఎటెండర్సు ఎదురెదురుగా తనపనులు పరుగులుతీస్తూ చేస్తున్నట్టూ కలలు వచ్చేవి గణపతిరావుకు. కవ్వించి ఎవడ్నో కొడుతుండగా అతడికి మెలకువ వచ్చేది. తన శరీరాన్ని తడిమి చూసుకునేవాడు. ఎముకలు చేతికి తగలగానే తనమీద తనకే కోపం వచ్చేది. అంతలోకే జాలివేసేది. ఆ కలలే మరికొంతసేపు వుంటే బాగుండేదనిపించేది.

రకరకాల ఎడ్వర్‌టైజుమెంట్సు చూసి టానిక్కులు తెప్పించుకుని తాగేవాడు. ఫారెక్సు బేబీని చూసి చిన్నప్పుడు తనకుఫారెక్సు

## వాసిరెడ్డి సీతాదేవి

పెట్టనందుకు తల్లిని తిట్టుకొనేవాడు.

ఒకసారి ధైర్యంచేసి డాక్టరుదగ్గరకెళ్ళాడు. డాక్టర్ అతడ్ని జాలిగా చూస్తూ టానిక్కులు లాభంలేదు. వయస్సు ఏళ్ళుదాటాక దానంతటదే వళ్ళు వస్తుందిలే అని చెప్పాడు. డాక్టర్ని తిట్టుకుంటూ ఇంటికి వచ్చాడు.

గణపతిరావు వయసు ఇరవైఏడు ఏళ్లు. మరో మూడు నాలుగేళ్ళు! నిట్టూర్చాడు గణపతిరావు.

ఒకరోజు ఆఫీసుకు వస్తుండగా ఓ పొ వాటి కుర్రాడు తోలు కోటు వేసుకొని కన్పించాడు. ఆ కుర్రాడు బక్కగా వున్నాడు. అయినా ఆ కోటులో బొద్దుగా వున్నట్టే కన్పించాడు.

ఆ సాయంత్రమే అబిడ్‌కు వెళ్ళాడు. బజారంతా గాలించాడు, ఒక షాప్‌లో తనకు కావల్సిన తోలుకోటు కన్పించింది. వెంటనే బేరంకూడా చేయకుండా, ఆలస్యం అయితే మరెవరైనా ఆ కోటుకోసం వస్తారన్నట్టుగా, కోటు కొనుక్కొని బయటకు వచ్చాడు.

ఒక పెద్ద అద్దంకూడా కొన్నాడు. ఆటోదిగి గబగబ పైకి వెళ్ళాడు.

"ఏంటిబాబూ! ఏదో కొన్నట్టున్నావ్?" ఇంటి ఇల్లాలు వరండాలో నిల్చుని ప్రశ్నించింది.

విన్పించుకోనట్టు వెళ్ళిపోయాడు. కోటువిప్పి వేసుకున్నాడు. గుండీలకు బదులు జిప్ వుంది. గొంతుదాకా జిప్‌లాగాడు. అద్దంలో చూసుకున్నాడు. అతడి కళ్ళు మిలమిలలాడాయి. అతడికి, తనలోకి ఏదో కొత్తశక్తి ప్రవేశించినట్టుగా అన్పించింది. ఆ రాత్రంతా ఎన్నెన్నో కలలు! అన్నీ కోటుగురించే.

తెల్లవారి ఆఫీసుకు తయారయ్యాడు. రెండు బనీన్లు వేసుకుని, దానిమీద ఉలెన్ స్వెట్టర్ వేసి ఆపైన షర్టు వేసుకొన్నాడు. అద్దంముందు నిల్చుని లెదర్ కోటు వేసుకొన్నాడు. సంతోషంతో వళ్ళుబ్బిపోయింది.

ఆఫీసుకు బయలుదేరాడు. జనంలో నడవడానికి భయం అన్పించలేదు. నిటారుగా నడుస్తున్నాడు. ఎదురు వచ్చేవాళ్ళు కళ్ళు






పెద్దవిగేసుకొని అతడ్ని చూస్తున్నారు! వాళ్ళలా చూస్తుంటే అతనికి సంతోషంగా వుంది. గర్వంగా వుంది. గొప్పగా వుంది.

ఎదురుగా వస్తున్నాడు ఓ లావుపాటి యువకుడు. అతడ్ని చూశాడు గణపతిరావు.

"రా! రా! నాకు డాష్ ఇవ్వడానికి వస్తున్నావా? రా? నేనేం భయపడటం లేదు." మనసులో అనుకుంటూ నిటారుగా పెద్ద పెద్ద అంగలు వేస్తూ ఆ యువకుడికి ఎదురుగా వెళ్ళాడు. ఆ యువకుడు గణపతిరావును ఆశ్చర్యంగా చూసి. పక్కకు తప్పుకుని ముందుకు వెళ్ళిపోయాడు.

గణపతిరావుకు పెద్దగా నవ్వాలనిపించింది. పగలబడి నవ్వాలనిపించింది. "బుజ్జినాయనా? మరి నన్నేమనుకున్నావో? పూర్వపు గణపతిరావు అనుకున్నావు కద్దూ?" మనసులోనే అనుకొని ముసి ముసిగా నవ్వుకున్నాడు.

బస్‌స్టాండులో నిల్చున్నాడు. జనంతో కిటకిటలాడుతున్న బస్ ఎక్కాడు. బస్‌లోని వాళ్ళంతా అతడిని ఆశ్చర్యంగా చూడటం చూసి, గణపతిరావు తనలో తనే గర్వంగా నవ్వుకున్నాడు.

పెద్ద పెద్ద అడుగులు వేస్తూ, ఆఫీసువాళ్ళందర్నీ కలియజూస్తూ ఆఫీసులోకి ప్రవేశించాడు గణపతిరావు.

అందరూ అతడ్ని తాము చేస్తున్న పని మర్చిపోయి కళ్ళప్పగించి చూశారు.

సీటులో నిటారుగా కూర్చున్నాడు.

సూపర్నెంటుకేసి నిర్లక్ష్యంగా చూశాడు.

సూపర్నెంటు తెరిచిన నోరు మూయ్యడం మర్చిపోయి చూస్తున్నాడు. గణపతిరావు చిరునవ్వు నవ్వాడు.

రోగ్స్? తననుచూసి భయంతో బిగుసుకుపోయారు. ఇంత కాలం తనను భయపెట్టారు. తనను ఒక జైంటును చూసినట్టుచూస్తున్నారు ఇప్పుడు.

చూడరు మరి? తన రూపం మారింది. తన నడకమారింది. తన చూపులు మారాయి. తనిప్పుడా పిరికి గణపతిరావు కాదు.

"పోచయ్యా?" అతడికంఠం అతడికే ఆశ్చర్యాన్ని కలిగించింది తన కంఠం ఇలా ఎప్పుడైనా ఖంగున మోగిందా?

ఎటెండరు పరుగున వచ్చాడు.

"మంచినీళ్ళు...." అతడిమాట పూర్తి కాకుండానే మంచి నీళ్ళకోసం ఎటెండరు పరుగుతీశాడు.

అలా రారా పోదిగాడాదారికి? పరుగులు తీస్తున్నావా? తియ్! తియ్! ఎవడికోసం తీస్తావ్? లేకపోతే నువ్వెంత? నీ బతుకెంత? నా మాటంటే దూడ పుల్లాయికింద చూశావుగదూ ఇంతకాలం.

పోచయ్య అందించిన గ్లాసు నీళ్లు గటగట తాగేశాడు. ఖాళీ గ్లాసుఅందుకున్నాడు. అంతవరకూ కళ్ళప్పగించి అతడ్నే చూస్తున్న ఎటెండర్.

పోచయ్య "ఏం సార్ ఒంట్లో బాగాలేదా?" అడిగాడు.

"నాకేం? చాలా బాగున్నాను."

అప్పుడు తెలిసింది గణపతిరావుకు. కోటుకోటుకింద వళ్ళు మండిపోతున్నట్టు.

"అదేమిటోయ్. చలికాలం పోతుంటే ఇప్పుడు కోటుకోటు వేసుకున్నావేం? అడిగాడు శేఖర్.

"ఆఫీసులోనైనా తీసి అవతల పెట్టొచ్చుగా?" అన్నాడు శంకర్రావు.

"అమ్మ శంకర్రావూ? నీ ఎత్తు నాకు తెలియదనుకున్నావా? కోటుతీసి పక్కన పెడ్తే ఏ బాత్‌రూంకో వెళ్ళినప్పుడు కోటు దాచేసి నన్ను ఏడ్పించాలని చూస్తున్నావు గదూ? అసలు సంగతి ఈ కోట్లో నన్ను చూస్తుంటే నీకు భయం వేస్తోంది. అందుకే...." మనసులోనే అనుకున్నాడు గణపతిరావు.

సమాధానంగా, గంభీరంగా నవ్వాడు. అతడినవ్వు అతడికే హుందాగా అన్పించి తను ఇంత గొప్పగా నవ్వగలడా అని ఆశ్చర్యపోయాడు.

గణపతిరావుకు లోపల ఉడికిపోతున్నది. కోటుతీసి దూరంగా పడెయ్యాలనిపిస్తుంది. లోపల బనీన్లూ, షర్టు చెమటతో తడిసిపోయాయి.

తీసేస్తే ఇంకేమయినా వుందా? మళ్ళీ ఈ ఇమేజ్ పోదూ? క్రమంగా అదే అలవాటు అవుతుంది.

ఎంత ప్రయత్నించినా ఈ ఉడుకు భరించలేక పోతున్నాడు. అర్ధరోజు శెలవుపెట్టి ఇంటికి బయలుదేరాడు.

గదిలోకి వెళ్ళి అద్దంముందు నిల్చున్నాడు. ప్రతిబింబాన్ని చూస్తూ పలకరింపుగా నవ్వాడు,

"చూదావా గణపతీ! కాదు! కాదు! గణపతిరావుగారూ? ఇవ్వాళ నిన్నుచూసి అందరూ భయపడిపోయారు. ఎప్పుడు లీవు పెట్టినా సవాలక్ష ప్రశ్నలు వేసే ఆ సూపర్నెంటుగాడు, ఈ రోజు కిక్కురుమనకుండా సంతకం పెట్టాడు. నువ్వు ఎదురుగా వుంటే వాడికి గుండె దడగా ఉంది.

అద్దం ఎదురుగా నిలబడి ఎంతోసేపు మాట్లాడాడు.

గణపతిరావుకు ఆఫీసులో అందరూ తనకోటు కొట్టెయ్యడానికి కుట్ర చేస్తున్నట్టుగా అన్పించసాగింది. ఆ భావం రోజురోజుకూ బలపడుతూనే వుంది.

"రాస్కెల్స్! గుసగుసలాడుతూ వుంటారు! మీ కుట్రనేను పసిగట్టలేదనుకున్నారా? నేనంత పిచ్చివాణ్నేం కాదు. మీ వేషాలన్నీ చూస్తూనే వున్నా. నా కోటు మీకు చిక్కనిస్తానా? మీరు ఎన్ని ఎత్తులు వేసినా లాభంలేదు.



స్టైలు చూస్తూ, తనలోతనే అనుకుంటూ, ఆఫీసులోవాళ్ళను ఓరగా చూస్తాడు గణపతి.

"కోల్డువార్, కోటువార్! ఒకరోజు తప్పదు. ఢిష్యుం! ఢిష్యుం అంతవరకూ తప్పదు వీళ్ళనూ, వీళ్ళ ప్లాన్లనూ ఒకకంట కనిపెట్టి వుండాలి. పోరాటం తప్పదు! ఎవడ్రా నా ఎదురుగా నిలబడి చెయ్యెత్తగలడు!"

అనుకుంటూ ముసిముసిగా నవ్వుకుంటాడు.

ఇంటివారి అబ్బాయి ఆదిత్య ఆ కోటు గురించి అనేక ప్రశ్నలు వేశాడు. తన కోటుమీద వాడికన్ను పడిందనుకొని అతడిని తప్పించుకు తిరుగుతున్నాడు గణపతిరావు.

ఆఫీసువాళ్ళతో ఒకసారి యుద్ధానికి దిగక తప్పదు. తను సిద్ధంగా ఉండాలి.

గణపతిరావు అద్దంముందు నిలబడి ప్రాక్టీసు చెయ్యసాగాడు అందుకోసం రెండుమూడు సూపర్ హీరోలు యాక్టుచేసిన సినిమాలు మూడు నాలుగుసార్లు చూశాడు. ఆ పట్టులూ, ఎగరడాలూ, జాగ్రత్తగా పరిశీలించి చూశాడు.

గతంలో శేఖరో, రాజో, గణపతిని ఆటలు పట్టించేవాళ్ళు. వాళ్ళంటేఅతడికి కసి. ఇప్పుడు వాళ్ళు అతడ్ని జాలిగా చూస్తారు. కాని గణపతికి వారి చూపుల్లో భయం కన్పించేది. సంతృప్తిగా తల పంకిస్తూ నవ్వుకునేవాడు.

ఒకరోజు వాళ్ళిద్దరూ లోపల తోలుబనీన్లు వేసుకున్నట్టు అన్పించింది.

"ఒరే! రాస్కెల్స్! మీ కుట్రను నేను తెలుసుకోలేననుకున్నారా? నన్నే మోసం చేస్తారా? నా కళ్ళు ఎక్సరేకళ్ళురా! లోపల వేసుకున్నా నా కళ్ళు చూడగలవు.

ఒరేయ్ రాజూ! శేఖర్! నాకు తెలుసురా మీకు నేనంటే చచ్చేంత భయం పట్టుకుందని! నా మీద యుద్ధానికి తయారవుతున్నారట్రా? పొట్టి వెధవల్లారా! లిల్లీపుట్స్‌ల్లా మీరు మీ అవతారాలూ అమూదం ముఖాలూ మీరూ! నా జోలికొచ్చారా చచ్చారే?"

వాళ్ళను చూస్తూ అనుకొనేవాడు గణపతి.

తను హీరో అయిపోయాడు. అందుకే వాళ్లు తననే అనుకరిస్తున్నారు.

బోడిగాళ్లు ఎంత అనుకరించినా తను తనే! వాళ్ళు వాళ్ళే! అసలు అసలే! నకలు నకలే! అసలుబలం నా కోటులో వుందిరా! అందుకేగా నా కోటు కొట్టెయ్యాలని చూస్తున్నారు మీరందరూ? ఎన్నిగుండెలు మీకు నా కోటును నానుంచి దూరంచెయ్యడానికి?

ఆరోజు గణపతిరావుకు తలుపు తాళం తీస్తుంటే అంతకుముందే మారు తాళంతో ఎవరో లోపల ప్రవేశించి కూర్చున్నారనిపించింది. జంకుతూనే తలుపు తెరిచాడు. లోపలకు తొంగిచూచాడు. ఎవరూ కనిపించలేదు. లోపలికెళ్ళి మంచంకింద చూశాడు. తలుపు చాటున చూశాడు. ఎవరూలేదు.

కోటుతీసి బాత్‌రూంలోకి వెళ్ళాడు. ముఖం కడుక్కుంటుంటే వెంటిలేటర్‌లోనుంచి ఎవరో తొంగిచూసినట్టుగా అన్పించింది. కళ్ళు తెరిచాడు. సబ్బునీళ్ళు కళ్ళల్లోకి పోయి కళ్ళు మండసాగాయి. గబ గబా ముఖం కడుక్కొని గదిలోకి వచ్చి ముఖం తుడుచుకున్నాడు. కోటు కేసి చూశాడు అది గోడమీద మేకుకులేదు. తృళ్ళిపడ్డాడు. కుర్చీ మీదవుంది. ఇదేమిటి? ఇది ఇక్కడెలా వుంది? ఎవరో తనకోటు తీసుకెళ్ళే ప్రయత్నంలో లోపకు వచ్చారు. తను వస్తున్నట్టు పసిగట్టి కోటు కుర్చీమీద పడేసి పారిపోయారు.

గణపతిరావు కోటు వేసుకొన్నాడు. ఆరాత్రి కోటుతియ్యకుండానే పడుకున్నాడు. ఎవరో గదిముందు తిరుగుతున్నట్టు అలికిడి విన్పించింది.

ఇంకెవరు? ఆ ఆదిత్యగాడే? ఆఫీసు వాళ్ళే వాడిని ఈ పనికి పురమాయించి వుంటారు. బాగా డబ్బు తినబెట్టి వుంటారు. తన బుర్ర చాలా క్విక్‌గా పనిచేస్తున్నది. వెంటనే వాళ్ళకుట్రను తెలుసుకోగలిగాడు.

మరో వెర్రి వెంగళాయిగాడైతే కోటు ఈపాటికి చెయ్యిజారిపోయేదే? తన తెలివి తేటల వల్లే తన కోటు ఇంకా తన దగ్గిర వుంది.

గణపతిరావుకు కోటు పోతుందనే భయం ఎక్కువైంది. బయటకి రావాలంటే భయం పట్టుకుంది. కొద్ది రోజులుగా ఆఫీసుకు కూడా వెళ్ళడంలేదు.

ఆ రోజు ఆఫీసుకు బయలు దేరాడు.


"ఇవాళ తప్పదు. యుద్ధం తప్పదు. ఢిష్యుం ఢిష్యుం తప్పదు. నేనూ అందుకు సిద్ధంగానే వున్నాను. రండ్రా ఎవరొస్తారో? నేను రెడీ!"

ఆలోచిస్తూ ఆఫీసులోకి అడుగు పెట్టాడు. అతడి వాలకం చూసి నిజంగానే అందరూభయపడి పోయారు. జుట్టు రేగివుంది. కళ్ళు ఎర్రగా జ్యోతుల్లా వున్నాయ్. ముఖం కూడా ఎర్రగా కంద గడ్డలా వుంది.

"ఏవయ్యా గణపతీ! ఏమైపోయావ్? లీవు లెటర్ కూడా లేదు. ఒంట్లో బాగాలేదా! ఇవ్వాళ సాయంత్రం నేనూ శేఖరం వచ్చి చూద్దామనుకున్నాం." సూపర్నెంటు అతడి కళ్ళలోకి లోతుగా చూస్తూ అన్నాడు.

"రాస్కెల్స్! రోగ్స్! ఇంటికూడా రావాలను కొన్నారా? ఎందుకూ! నా కోటు కొట్టెయ్యడానికేగా? ఆమాత్రం నాకు తెలియదేమిటి?"

అందరూ బిత్తరపోయి బిగిసిపోయారు.




"ఏడేడు సముద్రాలు-అవి దాటాక ఒక కీకారణ్యం-కాకులు దూరని కారడవి- చీమలు దూరని చిట్టడ:- ఆ అడవి మధ్యలో ఓమర్రి చెట్టు- ఆ చెట్టు చుట్టూ పాము:- మంద్రగబ్బిలూ- భూత ప్రేత పిశాచాలూ కాపలాకాస్తుంటా . ఆ చెట్టుకో తొర్ర- ఆ తొర్రలో ఒక రామచిలక- ఆ చిల మెడలో మాంత్రికుడి ప్రాణం-" ఆపి విరగబడి నవ్వాడు. న తూ నవ్వుతూ ఎవరో పీట నొక్కినట్టు ఠక్కున ఆగాడు- మళ్లీ అందుకున్నాడు- "వాడి ప్రాణాలు చిలక మెడలో- తోలు కోటులో "

"గణపతీ! గణపతీ! ఏమిటలా ాట్లాడుతున్నావ్? ఇటు చూడు-" శేఖరం కరం వణికింది.

"ఏమిటలా చూస్తారు? బోడివెధవా ుల్లారా! నాకు తెలుసురా మీ ఎత్తులు? రాస్కెల్స్ నాకంతా తెలుస నేనంటే మీకు భయం. నా కోటులోనే నా బలం వుందని తెలిసి ఆ కోటు కొట్టెయ్యాలని చూస్తున్నారు." గల గలనవ్వసాగాడు. తడి నవ్వు చెడిపోయిన టేబుల్ ఫాన్‌ను ఆన్ చేస్తే వచ్చే శబ్దంలా వుంది.

సూపర్నెంటు లేచి ఖంగారుగా అ సరు గదిలోకి పరుగు తీశాడు.

"ఒరేరే! ఎందుకురా పరిగెత్తు న్నావ్? గోచి- గోచి ఊడింది-" చప్పట్లు కొట్టాడు గణపతిరా్.

ఆఫీసరు సూపర్నెంటు వెనకే సెక్షన్‌లోకి వచ్చాడు.

అందరూ అతడ్ని చూసి లేచి ని్చున్నారు.

గణపతిరావు లేవలేదు.

కాళ్ళూపుతూ, తలెత్తి ఆఫీసర్ని ర్లక్ష్యంగా చూశాడు.

"గణపతీ!" ఆఫీసరు గణపతి సీటు దగ్గరకొచ్చి పిల్చాడు.

గణపతి బిగిసిపోయి కూర్చున్నా . పెదవులు రెండూ బిగ బట్టాడు.

"గణపతీ ఇలా చూడు!" ఆఫీస కంఠం ఆర్ద్రంగా పలి కింది.

"ఏం? ఎందుకు చూడాలి? వ్వేం నలకూబరుడివా? మన్మధుడివా? ఏం చూడమంటావ్. అందాన్నా!" విరగబడి నవ్వసాగాడు గణపతి.

ఆఫీసరు రెండడుగులు వెనక్కి శాడు అప్రయత్నంగానే. ఓ క్షణం ఆ ముఖంలోకి-చూసి "షణ్ముగం!రా!" అని తన గది లోకి వెళ్ళిపో ాడు.

సూప ంటు షణ్ముగం అతన్ని అనుసరించాడు.

"పా పోయాడు నాయాల. భయపడిపోయాడు. వాడూ మీతో చేతు కలిపాడు కదూ? నాకు అన్నీ తెలుసురా! రండిరా ఎవరొస్తారో!" అంటూ చివ్వునలేచి బల్లమీద నిలబడ్డాడు.

టైపిస్టు నాగమణి చేతివేళ్ళు మిషను మీద బిగిసుకు పోయాయి. ముఖ తడారిపోయింది.

గణప రావు ఏదేదో! అంటున్నాడు గాల్లోకి చేతులు విసురు తున్నాడు. ఒక్క సారిగా బల్ల మీదనుంచి కిందకు దూకాడు.

గణప రావుకు అంతవరకూ హీరోగా వున్నతను ఒక్క సారిగా విలన్ మారిపోయినట్టుగా అన్పించింది.

మోహ బాబు అయిపోయి అంతలోకే గబ్బర్ సింగ్‌గా మారిపోయిన గా అన్పించింది.

నోట్లో ఏదో వున్నట్టు నములుతున్నాడు. గవద ఎముకలు కిందకూ పైకి కదుల్తున్నాయ్.

"రం డా! రండి! పిరికి సన్నాసుల్లారా! రండి! అరుస్తు న్నాడు.

ఇద్దరు ఎటెండర్స్ వచ్చి అతడి చెరో రెక్క పట్టుకున్నారు. లెదర్ కోటు వాళ్ళకు పట్టుచిక్కలేదు. పట్టుకుంటుంటే జారి పోతున్నాడు

గణ రావు సినీమాల్లోని విలన్‌లా ఎగుర్తూ పిడికిలి బిగించి ఒకడి ముక్కు మీద గుద్దాడు. రెండోవాడి పొట్టలో తన్నాడు.ఇద్దరూ అరుస్తూ ప గు తీశారు.

ఆ కలకు పక్క సెక్షన్స్ వాళ్ళు వచ్చారు.

"ఊ రండిరా! రండి! అచ్చం సినీమాల్లోలాగే ఫైటింగ్ చేస్తున్నట్టు ంతులేస్తున్నాడు. చేతులు విసురుతున్నాడు.

"డి ్యం! డిష్యుం! ఆడపడుచూ! నాగమణీ! నువ్వేం భయ పడకు చెల్లీ!"

నాగమణి లేచి పారి పోయింది.

ఆఫీసరు వచ్చి గది గడప దగ్గర నిల్చున్నాడు.

"ఏం! నీకు ఒకటి వేడి వేడిగా వడ్డించనా?" అంటూ ఆఫీ సరు వైపు డిచాడు.

అందరూ అతడి మీద పడి పట్టుకోవడానికి ప్రయత్నిస్తు న్నారు. ముందుకి పోకుండా అడ్డుపడ్తున్నారు.

"నీకేం కర్మరా! నీకూ నా కోటే కావాల్సొచ్చిందా ? పందిలా బ సి వున్నావ్?" తనను పట్టుకొన్న వాళ్ళతో పెనుగు లాడుతూనే, ఆఫీసర్ని చూస్తూ అన్నాడు గణపతిరావు.

"ఆ కోటులాగెయ్యండి." సైకాలజీ ఎం. ఏ. చదివిన రాజేంద్ర అన్నాడు.

కోటు లాగేస్తుంటే అరుస్తూ పెనుగులాడుతున్నాడు.

కోటు లాగేశారు. ఆ చేతి నుంచి ఆ చేతికి దూరంగా వెళ్ళి పోయింది కోటు.

గణపతిరావు ఒక్కసారి తీసేసిన టైరులా చప్పబడి చతికిల బడిపోయాడు. పట్టుకొన్న వాళ్ళచేతుల్లో జవజవలాడి జారిపోయాడు.

"నా కోటు! నాకోటు!" భోరున ఏడ్వసాగాడు గణపతిరావు.

"ఇస్తాంలే. నీ కోటు మా కెందుకు అల్లరి చెయ్యకు."

"ఏడ్వకు, ఇటుచూడు గణపతీ!

"నాకోటు కొట్టేశారు. మీరుకుక్కలు-పందులు-రోగ్స్-" అరుస్తున్నాడు. ఏడుస్తున్నాడు.

అతడ్ని బలవంతంగా వ్యాన్ ఎక్కించారు.

నలుగురైదుగురు అతడినిపట్టుకొ వ్యాన్‌లో కూర్చున్నారు. వాళ్ళ చేతులు-కండ లేనిఎముకల్ని పట్టుకొనివాళ్ళ చేతులు ఒరుచుకుపోతున్నాయి.

వ్యాన్ కదిలింది.

ఆఫీసు వాళ్ళంతా కదిలి పోతున్న వ్యాన్‌ను జాలిగాచూస్తూ నిలబడ్డారు.

ఎర్రగడ్డకేసి వ్యాన్ పోతున్నది.

"నా కోటు-నా కోటు-" ఓపిక నట్టుగా చిన్నగా అంటున్నాడు గణపతిరావు.

వ్యాన్ మానసిక ఆరోగ్య ఆసుపత్రిలోకి ప్రవేశించింది.

ఇద్దరు వార్డర్లు చెరోరెక్కా పట్టుకొని లాక్కెళుతున్నారు.

"నా కోటు నా కోటు" అరుస్తూనే వున్నాడు.

అతడి వెంట ఆఫీసువాళ్ళు కూడా నడుస్తున్నారు:

"డాక్టరుగారు ఇదే వస్తున్నారు." అన్నాడు ఒక వార్డరు.

చాలా పొడవుగా సన్నగా, తెల్లకోటుతో ఊగుతున్నట్టు నడుస్తున్నాడు డాక్టర్. అతడి పక్కనే చీర మీద తెల్లకోటు వేసుకొన్న మరో లేడీ డాక్టర్ నడుస్తోంది

ఆమె నల్లగా వుంది. లావుగావుంది. చెవులు పక్కగా కెంపుల మీద నల్లటిజుట్టు. పళ్ళెత్తు. ఆ పక్కనే తెల్లపావురంలా, కాంతిదూతలా ఓ నర్సు--

"ఏమైంది?"

తమకు తెలిసినంతవరకు శేఖరం చెప్పాడు. తోలుకోటు వేసుకుంటున్నప్పట్నుంచీ అతడిలో వచ్చిన మార్పుగురించిచెప్పాడు.

డాక్టరు అదోలా నవ్వాడు కేసుచూడగానే అర్థం అయినట్టు.

"పర్వాలేదు త్వరలోనే తగ్గిపోతుంది. జెస్ట్ ఇన్ ఫీరియారిటీ కాంప్లెక్స్." అన్నాడు డాక్టర్.

లేడీ డాక్టర్ చివ్వున తలతిప్పి చూసింది.

"ఇన్ ఫీరియారిటీ కాంప్లెక్సు వున్నా--"

"అందరికీ రాదు." అన్నాడు లేడీ డాక్టర్‌మాటల్ని మధ్యలోనే అందుకుని.

ఓ క్షణం ఆగి డాక్టర్ మళ్ళీ అన్నాడు- ఆ కంప్లెక్సు దాదాపు నూటికి తొంభయ్‌మందిలో వుంటుంది. కాని అది మోతాదు దాటినప్పుడే"

"రాగాన పడుతుందటారు!" అని ఆనల్లటి ముఖంలో తెల్లటి పళ్ళు కన్పించేలా నవ్వింది లేడీ డాక్టర్.

డాక్టర్ కూడా చిరునవ్వు నవ్వాడు.

నర్సు నవ్వలేదు. జాలిగా పేషెంటునే చూస్తోంది.

"అతన్ని విశ్వామిత్ర వార్డులోకి తీసుకెళ్ళండి. నేను వచ్చి చూస్తాను." అని వార్డర్లకు చెప్పి, ఆఫీసు వాళ్ళతో "మీరు నాతో రండి" అంటూ ఆఫీసు కేసి నడక సాగించాడు డాక్టర్.

వార్డర్లు లాక్కెళుతుంటే "నా కోటు నా కోటు" అంటూ కీచుగా అరుస్తున్నాడు.

ఏడుస్తూనే నవ్వుతున్నాడు గణపతిరావు.

అక్కడెక్కడో, ఓ మారు మూల పల్లెలో, ఓ తల్లి గుండె చెరువై పోయింది.

